





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం

28 ఏప్రిల్ 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవాల రోజు సెలవు ::: పోలీసులకు తెలంగాణ డీజీపీ శుభవార్త

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ పోలీసు శాఖ

నిత్యం ఒత్తిడిలో పనిచేస్తూ వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించలేకపోతున్నారన్న డీజీపీ

ఆధారాలు, దరఖాస్తు ఆధారంగా సెలవులు మంజూరు

## నిప్పుల కొలిమిలా తెలంగాణ.. వడదెబ్బ, పిడుగుపాటుతో నలుగురి మృతి



రాష్ట్రంలో 46 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు

రానున్న మూడు రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం

పలు జిల్లాల్లో సాయంత్రం కురిసిన చిరుజల్లులతో ఉపశమనం

ఉత్తర తెలంగాణ జిల్లాలకు వడగాల్పుల హెచ్చరిక

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి ::: మహేశ్ కుమార్ గౌడ్



బీజేపీ తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తుందని విమర్శ

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందన్న టీపీసీసీ చీఫ్

వచ్చేసారి 2023 ఎన్నికల ఫలితాలు రిపీట్ కావాలని ఆకాంక్ష

# బీఆర్ఎస్-బీజేపీ మధ్య చీకటి ఒప్పందం

## కవిత వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందించాలి: సీఎం రేవంత్



కాళేశ్వరం అంశంపై సీబీఐ విచారణకు ప్రయత్నాలు

వచ్చే ఎన్నికల్లో కూటముల మధ్యే పోటీ అన్న రేవంత్

కుటుంబ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు

ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలో తేల్చుతామని స్పష్టం

రాజకీయాల్లో ఎలిమినేషన్ ప్రాసెస్ కొనసాగుతోందని వ్యాఖ

హైదరాబాద్: బీజేపీతో భవిష్యత్తులో కలవబోమని తాను నమ్మే దేవుడిపై ఒట్టు పెట్టి చెప్పగలరా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌కే పరిమితమైన వ్యక్తికి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం లేకపోతే విలీనంపై ఎందుకు చర్చ జరుగుతోందని నిలదీశారు. ఈ విలీన అంశంపై కవిత చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప భవిష్యత్తు లేదని, ఆ పార్టీ రాజకీయంగా క్షీణిస్తున్నదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఒక దశలో ఉద్యమం, మరో దశలో అధికారమే ఆ పార్టీని నిలబెట్టాయని, ప్రస్తుతం ప్రజలు తిరస్కరించడంతో ఆ పార్టీ పరిస్థితి దుర్బలమైందన్నారు. కుటుంబ రాజకీయాలు, అంతర్గత విభేదాల కారణంగా బీఆర్ఎస్ బలహీనపడిందని

(మిగతా 2వ పేజీలో)



## 'చిల్లర పాలన.. సీఎం మాటలేంటి?'

బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకపై కేసీఆర్ .. ప్రభుత్వ పనితీరుపై కేసీఆర్ తీవ్ర ఆగ్రహం

ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యమని ఆరోపణ.. రైతుబంధు అమలులో గందరగోళం అంటూ విమర్శ

కాంగ్రెస్ హామీలపై పోరాటానికి పిలుపు.. మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు డిమాండ్

పార్టీ కమిటీలన్నీ రద్దు.. సభ్యత్వ డ్రైవ్ సిద్ధం.. ఎంపీల నిర్లక్ష్యంపై విమర్శలు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై బీఆర్ఎస్ అధినేత ఖ. జష్ట్రుఅనతీఘంష్ట్రవఘుతీ =ఘశీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి మాట్లాడే భాష, వ్యవహార శైలి ఏమిటో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. ప్రజలు రాష్ట్ర పరిస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సమావేశంలో ఆయన ఘాటు విమర్శలు చేశారు. రాష్ట్రంలో కనీసం ధాన్యం కొనుగోలు కూడా సక్రమంగా జరగడం లేదని

(మిగతా 2వ పేజీలో)

## కాంగ్రెస్, బీజేపీ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పిస్తాం: కేటీఆర్



ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అన్న కేటీఆర్

పదేళ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణను అగ్రభాగన నిలపెట్టారని ఉద్ఘాటన



## హైదరాబాద్ లోని పలు పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు

తెలంగాణలో పెరుగుతున్న ఇంధన కొరత సమస్య

ప్రస్తుతం పెట్రోల్ కన్నా ఎక్కువగా ఉన్న డీజిల్ కొరత

కొరత వార్తలను నమ్మొద్దన్న పౌరసరఫరాల శాఖ కమిషనర్

ఇంధన కొరత సమస్య ఇప్పుడు తెలంగాణ వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ సంక్షోభం, తాజాగా హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు జిల్లాలకు పాకింది. నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పౌరసరఫరాల శాఖ భరోసా ఇస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పెట్రోల్ కంటే డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. వ్యవసాయ పనులకు, భారీ వాహనాలకు డీజిల్ అత్యవసరమైన తరుణంలో స్టాక్ లేదని నిర్వాహకులు చేతులెత్తేస్తున్నారు. దీంతో రాబోయే రోజుల్లో ఇంధనం దొరకదనే వదంతులు సోషల్ మీడియాలో షికారు చేయడంతో, ప్రజలు డబ్బాలు, డ్రమ్ములతో బంకుల వద్దకు క్యూ కడుతున్నారు. పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ఈ సమస్య వెనుక ఉన్న ఆసక్తికర విషయాలను వెల్లడించారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నా, దేశీయంగా ధరలు పెరగకపోవడంతో ఆయిల్ కంపెనీలు భారీగా నష్టపోతున్నాయి. ఈ నష్టాలను తగ్గించుకునే క్రమంలో కంపెనీలు తమ రిటైల్ అవుట్‌లెట్లకు చేసే సరఫరాలో భారీగా కోత విధించాయి. అడ్వాన్స్ పేమెంట్ చేసినా ట్యాంకర్లు రావడం లేదని, క్రెడిట్ ఫెసిలిటీని కూడా కంపెనీలు రద్దు చేశాయని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం





ప్రమాణం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

కోదండరాం, అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

ముస్లింల ఓట్ల కోసం తనకు మంత్రి పదవి ఇచ్చారనే వాదనలో వాస్తవం లేదన్న అజారుద్దీన్



## హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు చెక్.. రూ.7,042 కోట్లతో 'హెచ్-సిటీ'

హైదరాబాద్ అభివృద్ధికి 'హెచ్-సిటీ' పేరిట ప్రభుత్వ కొత్త ప్రణాళిక

మౌలిక వసతుల కోసం రూ.7,042 కోట్లకు పరిపాలనా అనుమతులు

## మంత్రి ఉత్తమ్ పేరుతో భారీ స్కామ్.. ఇన్‌ఫ్రా సంస్థకు 1.70 కోట్ల టోకరా!

గ్రీన్ మెట్రో ఇన్‌ఫ్రాటెక్ సంస్థ డైరెక్టర్ బొడ్డు అశోక్‌ను బురిడీ కొట్టించిన బంగారు యాదవ్

ప్రాజెక్టుకు లైన్ క్లియర్ చేస్తానని నమ్మబలికిన వైనం

బంగారు యాదవ్ కోసం గాలిస్తున్న పోలీసులు





## హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు మూడు షరతులు పెట్టిన ఇరాన్.. ససేమిరా అంటున్న అమెరికా

యుద్ధాన్ని ముగించి, హర్మూజ్‌ను తెరిచేందుకు అమెరికాకు టెహ్రాన్ కొత్త ప్రతిపాదన

నౌకా దిగ్బంధనం ఎత్తివేత, ఢ అణు చర్చల వాయిదా ప్రధాన డిమాండ్లు

అణు చర్చల వాయిదాను వ్యతిరేకిస్తున్న ట్రంప్, ప్రతిపాదనపై అసంతృప్తి

హర్మూజ్ మూసివేతతో ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి

అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించుకుని, యుద్ధానికి ముగింపు పలికేందుకు ఇరాన్ ముందుకు వచ్చింది. వ్యూహాత్మకంగా కీలకమైన హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని, అయితే అందుకు తమ షరతులను అంగీకరించాలని అమెరికాకు ప్రతిపాదించింది. ఈ మేరకు ఒమన్, పాకిస్థాన్ వంటి మధ్యవర్తుల ద్వారా టెహ్రాన్ తన ప్రణాళికను పంపింది. అయితే, ఇరాన్ పెట్టిన షరతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

### ఇరాన్ ప్రతిపాదన ఏంటి?

ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి మధ్యవర్తిత్వ దేశాల ద్వారా అమెరికాకు మూడు షరతులతో కూడిన ప్రతిపాదనను

# మీర్ పేట లో ఘనంగా బీ ఆర్ ఎస్ జెండా ఆవిష్కరణ





బాలాపూర్, వార్త మిర్రర్ జీ హెచ్ ఎం సీ మీర్ పేట్ 60వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ, రజతోత్సవ ఉత్సవాల ముగింపు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు, వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ 60 వ డివిజన్ లో పార్టీ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఆదేశానుసారం పాశ్ కాలని లో బి ఆర్ ఎస్ పార్టీ జెండాను మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ ఉద్యమ నాయకత్వం, పోరట పటిమ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైయిందని కొనియాడారు. అలాగే ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గం లో పేదల పక్షాన అలుపెరుగని పోరాటం సబితా ఇంద్రా రెడ్డి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ డైరెక్టర్ మేకల యాదగిరి, జిల్లెలగూడ శ్రీ మత్స్య వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ డైరెక్టర్ సుర్వి లతా శేఖర్ గౌడ్, కాంటెస్టెడ్ ఎంపీటీసీ కర్రె వెంకటేష్ కురుమ, కాంటెస్టెడ్ కార్పొరేటర్ ప్యాట నరసింహ్మ , సీనియర్ నాయకుడు పుప్పాల రామకృష్ణ , కార్మిక విభాగం నాయకులు కేతరాజు శంకర్, స్థానిక నాయకులు సహదేవ్, రూప్ కరణ్, బద్యానాయక్, మహమ్మద్ అలీ, బషీరాభి, శాయిరా, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యదర్శి సార్.. ఇదిగోండి లంచం

## -జగిత్యాలలో ఒక పేద మహిళ కన్నీటి కథ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27

ఒక పేద మహిళ చేతిలో డబ్బుల కట్ట. ఎదురుగా ప్రభుత్వ ఆఫీసు. ఆమె గొంతులో వణుకు. కళ్లలో నీళ్లు. ఆమె అంటోంది: "ఇదుగోండి సార్... మీరు అడిగిన యాభై వేలు... ఒక్క రూపాయి తక్కువ కాదు... ఇప్పుడు మా పని చేస్తారా?" ఇది సినిమా సన్నివేశం కాదు. ఇది నిజ జీవితం. మన చుట్టూ జరుగుతున్న కఠిన సత్యం. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూర్ గ్రామంలో రేంగుంట గంగమ్మ (భర్త: రేంగుంట రాజు) అనే మహిళకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఇల్లు లేని పేదలకు ఆసరాగా ప్రభుత్వం ఇచ్చేదే ఈ ఇల్లు. కానీ ఈ ఇల్లు తనకు రావాలంటే గంగమ్మకు ఒక అడ్డంకి వచ్చింది. "ముగ్గు పోసిన ఫొటోలు అప్లోడ్ చేయాలి" అనే చిన్న పనికి గ్రామ కార్యదర్శి ఆరిఫోద్దీన్ అనే అధికారి యాభై వేలు లంచం అడిగారు. అవును. ఇల్లు లేని పేద మహిళ దగ్గర యాభై వేలు లంచం. గంగమ్మ బాధ అక్కడితో ఆగలేదు. ఆమె భర్త పేరు మీద ఉన్న కొంచెం స్థలాన్ని తన పేరు మీదకు మార్చుకోవడానికే ఇంతకుముందు ముప్పై వేలు లంచం ఇచ్చేసింది. ఇప్పుడు ఇల్లు కోసం మరో యాభై వేలు. మొత్తం ఎనభై వేలు. ఒక పేద కుటుంబానికి ఎనభై వేలు అంటే అది డబ్బు కాదు అది చెమట, అప్పు, బాధ, అవమానం. గంగమ్మ ఒకటే ప్రశ్న అడిగింది. ఆ ప్రశ్న ఒక్కటే చాలు మన వ్యవస్థను కుదిపేయడానికి. ఉండటానికి దిక్కు లేకపోతేనే ప్రభుత్వం ఇల్లు ఇస్తుంది... ఆ ఇల్లు కోసం డబ్బులు అడిగితే మేమేం చేయాలి సార్?" ఆమె మాటలు నిజమే. పేదరికంలో ఉన్నవారికే ఈ ఇండ్లు. అలాంటి వారి దగ్గరే లంచం అడిగితే, వారు ఎక్కడికి వెళ్లాలి? కొందరు అనవచ్చు.. "అది గ్రామ కార్యదర్శి ఆరిఫోద్దీన్ తప్పు మాత్రమే" అని. కానీ నిజం అది కాదు. ఎందుకు ఇలా జరుగుతోంది? పై వారు పర్యవేక్షణ సరిగా చేయడం లేదు. ఫిర్యాదు చేయడానికి సులువైన దారి లేదు. అవినీతి చేస్తే తగిన శిక్ష పడటం లేదు. ఇవన్నీ కలిపే ఇలాంటి సంఘటనలు రోజూ జరుగుతున్నాయి. గంగమ్మ ఒక్కర్తే కాదు



ఇలా బాధపడేది. మన చుట్టూ ఎంతో మంది ఉన్నారు. వాళ్లకు తెలుసు – లంచం ఇవ్వకపోతే పని జరగదని. తెలిసీ ఇస్తారు. ఎందుకంటే వాళ్లకు వేరే దారి ఉండదు. ఇది చాలా బాధాకరమైన నిజం. గంగమ్మ ఘటనపై ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ చేయించాలి. గ్రామ కార్యదర్శి ఆరిఫోద్దీన్ తో సహా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. గంగమ్మకు వెంటనే ఇల్లు ఇప్పించాలి. ఇక మీద ఇలాంటివి జరగకుండా పారదర్శక వ్యవస్థను తీసుకురావాలి. లంచం ఇచ్చిన పేదలను నేరస్తుల్లా కాకుండా బాధితుల్లా చూడాలి. గంగమ్మ చేతిలోని యాభై వేలు అవి కేవలం డబ్బులు కావు. అవి ఆమె కన్నీళ్లు. కన్నీళ్లను డబ్బుగా మార్చే ఆ వ్యవస్థ ఎంత పెద్దదైనా మనుషుల ముందు అది చిన్నదే. ఈ కథ గంగమ్మ కథ మాత్రమే కాదు. ఇది మన సమాజానికి అద్దం. ఇకనైనా మార్పు రావాలి. అది ప్రభుత్వం చేతుల్లోనే కాదు.. మనమందరి చేతుల్లోనూ ఉంది. చుక్క గంగారెడ్డి సీనియర్ జర్నలిస్ట్

# స్విమ్మింగ్ పూల్ లో పడి బాలుడు మృతి

## నిర్వాహకుల నిర్లక్ష్యంతోనే ఈ దుర్ఘటన

## ఫిర్యాదు అందలేదు కుషాయిగూడ పోలీసులు



బాధిత కుటుంబానికి 20 లక్షలు చెల్లించాలి కాప్రా, వార్త మిర్రర్, ఫిబ్రవరి 27 : కుషాయిగూడ లోని స్పోర్టివ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్ లో ఓ బాలుడు మృతిచెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కుషాయిగూడ మూడుగుళ్ల దేవాలయానికి సమీపంలో కియా షోరూం కాంప్లెక్స్ వెనక భాగంలో స్పోర్టింగ్ స్పోర్ట్స్ ను అనంత నరేష్ రెడ్డి ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం చర్లపల్లి బి. ఎన్. రెడ్డి నగర్ కాలనీకి చెందిన బాలుడు బొడ్డు హృతిక్ (11) స్విమ్మింగ్ పూల్ కు వచ్చాడు. స్విమ్మింగ్ పూల్ లోకి దిగిన బొడ్డు రుత్విక్ నీట మునిగి చనిపోయాడు. 108 అంబులెన్స్ లో సకాలంలో సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతి చెందిన వృత్తి ఈసీఐఎల్ లోని శ్రీ చైతన్య స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్నాడు. ఇలాంటి అనుమతులు లేకుండా, సరైన కోచ్ పర్యవేక్షణ లేకుండా స్విమ్మింగ్ పూల్ నిర్వహిస్తున్న నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబ సభ్యులకు 20 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. స్విమ్మింగ్ పూల్ లో బాలుడు మృతి చెందిన సంఘటనపై కుషాయిగూడ పోలీసులకు లిఖితపూర్వకంగా ఇలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ ప్రణీత్ కుమార్ తెలిపారు.




# పారిశుద్య కార్మికులకు దుస్తుల పంపిణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 27 :

బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదిన వేడుకలను సోమవారం బిజేపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర సీనియర్ నాయకులు ఎస్. వెంకటేష్ గౌడ్, లక్ష్మీ ఆధ్వర్యంలో లాలాపేటలో 100 మంది జీహెచ్ఎంసీ పారిశుద్య కార్మికులకు దుస్తులు(మహిళలకు చీరెలు, పురుషులకు ప్యాంట్, షర్టు) పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి బిజేపి రాష్ట్ర కార్యదర్శి బండారు విజయలక్ష్మీ ముఖ్య అతిధిగా హాజరైనారు. తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యునిటీ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ఎమ్మెల్సీ మల్క కొమురయ్య ముఖ్య అతిధిగా హాజరై శిభిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్, నాయకులు బండేపల్లి ప్రవీణ్ కుమార్, కరుణాకర్, ఉపేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయశీ లో అష్టమ బ్రహోత్సవములు ప్రారంభం



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 27

శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయశీ , చింతకుంట చెరువు దగ్గర, జగిత్యాలలో అష్టమ బ్రహ్మోత్సవములు సోమవారం రోజున ప్రారంభం అయ్యాయి, అందులో భాగంగా మొదటి రోజు అనగా సోమవారం రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, నిత్య అభిషేకములు, విష్వక్సేన, ఆరాధన, పుణ్యాహ వచనం, రక్షా బంధనము, మాతలు శ్రీ విష్ణు నామాలు, శ్రీ లలిత సహస్ర నామాలు పారాయణశీ చేసారు. యిట్టి కార్యక్రమాలు ఆలయ అర్చకులు శ్రీ రామానుజ ఆచార్య ప్రణయ్ కుమార్, నరేష్ పర్యవేక్షణలో జరిగినాయి. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్. డాక్టర్.వడ్లగట్ట రాజన్న, అధ్యక్షులు ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్– లత, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి– గోపి, సహాయ కార్యదర్శి భారతాల రాజసాగర్– గీత, గుండేటి ధనుంజయ, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్– అర్చన పాల్గొన్నారు.



## జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మన్సురాబాద్ లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎల్బీనగర్ 27 ఏప్రిల్మన్సూరాబాద్ డివిజన్లో భారత రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీ చౌరస్తా వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావం వెనుక ఉన్న ఆశయాలు, లక్ష్యాలను స్మరించుకుంటూ ప్రజా సేవలో బి ఆర్ ఎస్ పార్టీ పాత్రను మరింత బలపర్చాలని సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కలిసికట్టుగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న, రుద్ర యాదగిరి, పండుగ ప్రవీణ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# ప్రభుత్వాలు గో సంరక్షణ చట్టాన్ని తేవాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27

జగిత్యాల జిల్లా రాయికల్ గో సమ్మాన్ అభియాన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ కు వినతి పత్రం సమర్పించారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ ప్రజల ఆత్మగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలిచిన 'దేశీయ గోవుల జాతి' సంప్రదాయాల నిరంతర ప్రవాహం, మన గొప్ప సాంస్కృతిక వారసత్వ పోషణ ఎల్లప్పుడూ గోవుల సామీప్యంలోనే వర్ధిల్లింది. తెలంగాణ గొప్ప జానపద సంస్కృతి, దాని చారిత్రక పండుగలు, వ్యవసాయ ఆధారిత జీవనవిధానం గోమాత లేకుండా అసాధ్యం. అలాంటి గోమాతలను అన్యాయంగా కళేబరాలకు తరలిస్తూ గో పశుసంపదన తరుదలకు అనేక రకాలుగా కొందరు పనిచేస్తున్నారని కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు తక్షణమే గో రక్షణ చట్టాన్ని ప్రవేశ పెట్టి చట్టం తేవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ తురగ రాజారెడ్డి, సామల సతిష్, ఎనగందుల రమేష్, కాయితి గంగాధర్, శంకర్ జి, శైలెంధర్, తదితరులు పాల్గోన్నారు.




## రాయికల్ లో ఘనంగా బి ఆర్ ఎస్ ఆవిర్భావ దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది... కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, మాజీ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారంపల్లి రాణి సాయి కుమార్ నాయకులు మహేష్ గౌడ్, కొయ్యడి మహిపాల్, లింగం గౌడ్, బత్తిని భూమయ్య, దివాకర్,సోహైల్, శ్రీరాముల సత్యనారాయణ, వినోద్, మహేష్, రాంచంద్రం, కట్ల నర్సయ్య, కోల రవి,సుతారి తిరుపతి, నీలి రమేష్, బొమ్మకశీటి నవీన్, రాంరెడ్డి, సందేల విక్రమ్ లు పాల్గొన్నారు...అలాగే మండలం లోనీ సింగరావుపేట, అల్లీపూర్ గ్రామాలలో అధ్యక్షులు, కార్యదర్శి ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది.



# పీపీసీ శివాజీ నగర్, రాయికల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధిలోని పీపీసీ శివాజీ నగర్, పీపీసీ రాయికల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ నాగార్జున, మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్ తో కలిసి ప్రారంబించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, సంఘం సి.ఈ.ఓ. ఎలిగేటి రవికుమార్, మాజీ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, పడిగెల రవీందర్ రెడ్డి, రైతు నాయకులు, సంఘ సభ్యులు, సంఘ సిబ్బంది జగదీష్, మహేష్, శంకర్, శ్రీనివాస్, రాజేష్, పాల్గొన్నారు.



# హిందూ సమ్మేళనం విజయవంతానికి బైక్ ర్యాలీ

జగిత్యాల జిల్లా రాయికల్ ప్రతినిధి ఏప్రిల్27

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో మంగళవారం (నేడు) నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సోమవారం సాయంత్రం ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ రాయికల్ – కోరుట్ల బైపాస్ రోడ్డు మీదుగా పురవీధుల గుండా భరతమాత విగ్రహం వరకు సాగి, అక్కడి నుంచి తిరిగి శివాజీ విగ్రహం వద్ద ముగిసింది. ర్యాలీలో పాల్గొన్న యువకులు,హిందూ సంఘాల ప్రతినిధులు "జై శ్రీరామ్", "భారత్ మాతాకీ జై" నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు. మంగళవారం జరగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, ధార్మిక చైతన్యం పెంపొందించేందుకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# తాజ్ పూర్ గ్రామంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### నిలిచిపోయిన తెలంగాణ ప్రగతి మళ్ళీ పరుగులు తీసే రోజు దగ్గరలోనే ఉంది -డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ -శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ బస్టాండ్ వద్ద టపాసులు పేల్చి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్థులకు స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ, 60 ఏళ్ల తెలంగాణ ప్రజల స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.అదే సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసిందని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో గత 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో నిలిచిందని, కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో వెనక్కి నెట్టిందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించిందని, కానీ ప్రస్తుతం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు.రాబోయే ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబి



యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మరపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు,ఎస్కే హైమద్ తదితరులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు



## జీడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

### - జెండాను ఆవిష్కరించిన పార్టీ శ్రేణులు

కల్వకుర్తి ఏప్రిల్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:- జీడిపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పార్టీ చారిత్రాత్మక పాత్ర పోషించింది. ఉద్యమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారథ్యంలోనే తెలంగాణ సాధ్యమైంది. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని పార్టీ శ్రేణులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ.కృష్ణయ్య,సుధాకర్, మంగలి వెంకటయ్య, భాషమౌని పర్వతాలు, ఖాజ, పల్లెముని శంకర్, ఎ.శివయ్య, కోళ్ల శ్రీశైలం, బంగారయ్య,ఎడ్ల ఆంజనేయులు,ఎడ్ల శేఖర్, చెన్నారెడ్డి,పల్లె మౌని శ్రీను, మహేశ్వరం,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి గారి చేతుల మీదుగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ భవనం ప్రారంభోత్సవం





వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో తుకుగూడ ఫ్యాబ్ సిటీ ప్రాంతంలో ఉన్న ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీ జి. సుధీర్ బాబు, జాయింట్ సీపీ చందనా దీప్తి, మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ, షాద్‌నగర్ డీసీపీ సిరీష , చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్, అదనపు డీసీపీ బి.వి. సత్యనారాయణ, ఏసీపీ హుస్సేన్ నాయుడు, ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.పి.వి. రాజు , మహేశ్వరం ఏసీపీ ఎస్. జనకి రెడ్డి, షాద్‌నగర్ ఏసీపీ బి. కిషన్, ఏసీపీ అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఇతర అధికారులు కూడా హాజరయ్యారు.అలాగే కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు మరియు హెడ్‌క్వార్టర్స్ ఆర్ఐలు కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ జి. సుధీర్ బాబు మాట్లాడుతూ,ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యకలాపాల కోసం మౌలిక సదుపాయాల ఏర్పాటుపై మరియు భవన నిర్మాణ ప్రక్రియపై మేము ప్రత్యేక శ్రద్ధ పెట్టాము. ఇందులో భాగంగా కమిషనరేట్ ప్రధాన కార్యాలయం కోసం ఒక తాత్కాలిక భవనాన్ని సిద్ధం చేశాము.ఈ భవనం సెంట్రల్ లొకేషన్‌లో ఉండటంతో ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంటుంది. అలాగే ఓఆర్ఆర్ పక్కన సర్వీస్ రోడ్డుకు ఆనుకుని ఉండటం వల్ల రవాణా పరంగా ఎంతో అనుకూలంగా ఉంటుంది.ఇదే సమయంలో, మీర్ ఖాన్‌పేట్‌లో 24 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. అక్కడ నూతన భవన నిర్మాణానికి ప్రాథమికంగా రూ. 25 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించి, ఒకటి నుంచి రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి కమిషనరేట్ కార్యకలాపాలను అక్కడికి తరలించనున్నాము.ప్రస్తుతం, సైబరాబాద్ మరియు హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ల తరహాలోనే ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యకలాపాలన్నీ ఈ తాత్కాలిక కార్యాలయం నుంచే నిర్వహించబడతాయి, అని తెలిపారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### - ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి, ఏప్రిల్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం చారగొండ మండలం చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన కందుకూరి మధు ఆర్థిక ఇబ్బందుల కారణంగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన పై స్పందించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఆయన, పార్టీ నాయకుల చేతుల మీదుగా రూ.10,000 నగదు సాయం అందించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. "బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటాం. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందిస్తాం. రాబోయే రోజుల్లో పిల్లల చదువుల కోసం కూడా ఆర్థికంగా ఆదుకుంటాం" అని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జి ఎస్ ఆర్ యువసేన నాయకులు ముత్యాల రమేష్, జిల్లెల్ల 3వ వార్డు సభ్యులు ముత్యాల నరేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీను, ఉపాధ్యక్షుడు రామస్వామి, మాజీ సర్పంచ్ అప్పల సత్తయ్య గౌడ్, బాలస్వామి గౌడ్, మల్లేష్, శ్రీను, వెంకయ్య, రవి కుమార్, రాకేష్, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం వితరణ


### సేవా కార్యక్రమంలో పాల్గొన్న మహిళ మండలి సభ్యులు





వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో

వనస్థలిపురంలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద పిల్లల పాఠశాలకు అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ,"ఈరోజు మా సమితితో పాటు మహిళా మండలి మహిళలు కూడా పిల్లలకు అల్పాహారం అందించడంలో మాకు సహాయపడ్డారు. ఈ పిల్లల ఆశీస్సులు ఆ మహిళల కుటుంబాలన్నింటికీ చేరాలని మేము దేవుడిని ప్రార్థిస్తున్నాము" అని ఎఅన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, ఇతర సభ్యులు పాకా సతీష్ యాదవ్, సునీల్ దరాడే, ఆకాష్ ధవాలే, దివ్య అగర్వాల్ పాల్గొన్నారు. పాల్చం తేజశ్రీ, పాకా అరుణా యాదవ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## చెంగిచెర్ల లో బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

### ఘనంగా సన్మానించి మెమొంటో అందించిన మహోత్సవ నిర్వాకులు

వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో

బోడుప్పల్ లోని చెంగిచెర్లలో జరిగిన బీరప్ప తామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పాల్గొన్న బిఆర్ఎస్ యాదాద్రి జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ని కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సన్మానించి మెమొంటోను అందించారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ గ్రామీణ ఉపాధి పనులు ప్రారంభించిన సర్పంచ్ రాకల సంతోష శ్రీనివాస్


### ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించిన సామాజికవేత్త డాక్టర్ రాకల శ్రీనివాస్





వార్త మిర్రర్ స్టేట్ బ్యూరో

భువనగిరి మండలం తాజ్ పూర్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫారం పాండు పని వద్ద సౌకర్యాలలో భాగంగా ఈరోజు తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష -శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ వార్డు సభ్యులు బొమ్మర రామకృష్ణ గారుఎస్కే హైమత్ మరియు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి నరేందర్ నాయక్, బొమ్మరపు బాలరాజ్ ఈరోజు పని ప్రదేశంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చిమంచినీటి సౌకర్యం నీడ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫారం పాండు పని వద్ద కొబ్బరికాయ కొట్టి పని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొనిన సిబ్బంది ఆశా వర్కర్ బింగి అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ పి రామస్వామి, కారోబార్ జి సుగుణాకర్, ఉపాధి కూలీలు పాల్గొనడం జరిగింది అలాగే పాలకవర్గానికి ఉపాధికూలీలు కృతజ్ఞులు తెలియజేయడం జరిగింది



## శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి, ప్రియతమ నేత కే సీ ఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ వేడుకలో శ్రీనివాస్ గౌడ్ గారితో కలిసి సీనియర్ నాయకులు బిక్షపతి ముదిరాజ్ , నార్సింగ్ , నర్సింహా , బాలరాజు, వినోద్ రెడ్డి , లక్ష్మణ్ , నవీన్ , వసంత్ గారునరేంద్ర రెడ్డి ,సలీమ్ భాయ్, నీలేష్,రాజు,భరత్, , దామోదర్ పాల్గొని కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేశారు.పార్టీ సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# కైలాసగుట్టలో భక్తుల కోసం కొత్త షెడ్‌కు ఆర్థిక సహాయం

కల్వకుర్తి ఏప్రిల్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కైలాసగుట్ట పై ధర్మశాస్త్ర భక్త బృందం నిర్మించిన అయ్యప్ప స్వాముల విరి అభివృద్ధికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తన వంతు సహకారం అందించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు టాస్క్ సీఓఓగా ఉన్న ఆయన, భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్ నిర్మాణానికి రూ.92,000 విలువైన చెక్కును శనివారం ధర్మశాస్త్ర భక్త బృంద సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజానికి మార్గదర్శకాలని, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అవసరమైన చోట సేవ చేయడమే తన లక్ష్యమని, ఇలాంటి దైవ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన సహకారం కొనసాగుతుందని తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరి పై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, మల్లేష్, శ్రీనివాసులు, చందు, రవి, రాజు, రవి సాగర్,



హరీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జె ఏ సి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా బి ఆర్ ఎస్ 26 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్, మల్కాజిగిరి :బిఆర్ఎస్ 26 వ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ ఉద్యమ నాయకుడు జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ బద్దం పరశురాం రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకుంటూ మల్కాజ్గిరి అభివృద్ధి పాలుపంచుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన పోరాటం మరువలేనిదని గుర్తు చేసుకుంటూ అదేవిధంగా బి ఆర్ ఎస్ అధికారంలోకి వచ్చేంతవరకు కేసీఆర్ వెంట నడిచి పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, అమీనుద్దీన్, రాము యాదవ్, ఖలీల్, చిన్న యాదవ్, రామచర్ల నర్సింగ్, ఉపేందర్, నీలం సతీష్, సైదులు, భాగ్యానంద్, ప్రభాకర్ రెడ్డి సిక్క ప్రభాకర్ గౌడ్, లక్ష్మీ ఆనంద్, సాయి గౌడ్ ఉషా సూరి, బాలకృష్ణ, మహేష్ గౌడ్, నవీన్ గోపాల్, నరహరి, హేమంత్, శివ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్, శ్రీకాంత్, సుధాకర్, నవీన్, ఉమాపతి, మల్లేష్, బాబన్న, నవీన్, శ్రీనివాస్,వాసు, నాగేష్, లక్ష్మణ్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 27 : బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని అధ్యక్షులు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాధిక చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రగతి బాటలో నడుస్తున్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. రానున్నది కేసీఆర్ పాలననేనని అన్నారు. కేసీఆర్ను ముఖ్యమంత్రిగా మళ్లీ చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండారి నీలం రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కాసమైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమార స్వామి, బేతాళ బాలరాజు, షేర్ మణెమ్మ, మురళి పంతులు, ఎస్ ఎ రహీమ్, రమేష్ చారి, సత్తమ్మ, సింగారపు మనమ్మ, సరిత, మాలతి సింగారపు శ్రీనివాస్, మొగులయ్య, గిరి, మొగులయ్య, బదేటి చిన్న, పిట్టల రాజు, నాగపూరి రాజు, సాయి రెడ్డి , సింగం రాజు, గద్దం శీను, గోలి శీను, సురేష్, సదాశివ చారి, ఈ భాస్కర్, కృష్ణ, సాంబశివరెడ్డి, తిరుమలయ్య, మన్సూర్, కరీం, శివ, ఆంథ్రూస్, సత్యనారాయణ గౌడ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కలను సాకారం చేసిన కేసీఆర్

## - బిఆర్ఎస్ జండా ఎగరవేసిన అర్కల కామేష్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 27 :- పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన అభివృద్ధి ప్రదాత కేసిఆర్ అని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ వేడుకల్లో భాగంగా అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో పాత మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిహెచ్ఎంసి 58, 59, 60 డివిజన్లో మీర్పేట్ చౌరస్తా లలితా నగర్ చౌరస్తా, స్వాగత్ గ్రాండ్, గాయత్రి నగర్ మెయిన్ రోడ్డు, ఆటో స్టాండ్, క్యాంప్ ఆఫీస్ సమీపంలోని దీన్ దయాళ్ నగర్ తదితర ప్రాంతాల్లో అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అర్కల కామేష్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు కోట్ల గొంతుకలను ఏకం చేసి విప్లవ శంఖం మోగించిన ధిక్కార వేదిక,సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కలను మాజీ సీఎం కేసీఆర్ సాకారం చేశారు. అగాధాలు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఆ పతాకం తలవంచ లేదు. అందుకే గులాబీ జెండా ప్రజలకు గుండె ధైర్యం తెలంగాణకు భరోసా . ఈ కార్యక్రమంలో నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, తీగల విక్రమ్ రెడ్డి ,దీప్లాల్ చౌహాన్, బొక్క రాజేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, నవీన్ గౌడ్, సిద్దాల బీరప్ప, సిద్దాల చిన్న బీరప్ప, సిద్ధాల అంజయ్య, బాలరాజ్, చరణ్ , బస్వప్ప, అవినాష్, సిద్దాల భరత్ , పంతంగి మాధవి, సునీత బాలరాజ్, లతా శేఖర్, వెంకటేష్, రామకృష్ణ , నరసింహ, శ్రీకాంత్ ముదిరాజ్, బలరాం, రజాక్, అర్జున్, యాదగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు





# జిల్లెల్ల గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

కల్వకుర్తి ఏప్రిల్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ జెండావిష్కరణ కార్యక్రమం సోమవారం ఉత్సాహంగా జరిగింది. గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మరియు మాజీ ఉపసర్పంచ్ పి. పాండు గౌడ్ ఆధ్వర్యంలో, మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఎంపీటీసీ శోభా శేఖర్ రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షుడు ముత్యాల రమేష్, వార్డు సభ్యులు ముత్యాల నరేష్, చి. ఆంజనేయులు కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పి. జంగయ్య గౌడ్, పార్టీ నాయకులు గుమ్మకొండ లక్ష్మయ్య, ఎముక యాదయ్య, కుమ్మరి శ్రీను, చిక్కొండ బంగారి, కంటే చిన్నయ్య, జి. వినయ్, పి. శేఖర్ గౌడ్, సత్తూరి శ్రీను, కుమ్మరి ఆంజనేయులు, చికొండ మల్లయ్య, మొర శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# గోమాతకు గౌరవం దక్కాలి....

## - ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి......

## - గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి.....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హైందవ సమాజం తల్లిగా భావించే గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, సిద్దిపేట జిల్లా. పీఠాధిపతులు, విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ప్రధాన కార్యదర్శి బోనకుర్తి విఠల్ పేర్కొన్నారు. సోమవారం గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డికి గోమాతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో గోమాత ను రక్షించేందుకు గోవధ నిషేధం చట్టం ఉన్నప్పటికీ ఎక్కడ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్బంధంగా గోవధ నిషేధం చట్టాన్ని అమలు చేయాలన్నారు. అంతేకాకుండా గోమాతకు ప్రత్యేక గౌరవాన్ని కల్పించాలన్నారు. దేశమంతటా గో సేవ సక్రమంగా సమానంగా జరిగేలా చూడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆవు పేడ గోమూత్రం ప్రాముఖ్యతను వ్యవసాయ మరియు ఇతర ఉపయోగాలలో పెరిగేలా పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు నిరోధిస్తూ గో ఆధారిత వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. అన్ని రాష్ట్రాల్లో గోశాలలకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గోవుల కోసం ప్రభుత్వం పశు గ్రాసాలను పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో గోశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం



ఉందన్నారు. గుహతులకు పాల్పడే వారికి, గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారికి జీవిత ఖైదు వంటి కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నారు. గోశాలలకు స్థానిక పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి హైదరాబాద్ పశ్చిమ జిల్లా యువ ప్రబారి పుట్ట వినయ్ గౌడ్, బీరంగూడ గోశాల రాజస్థానీ గేర్ మండలి సభ్యులు దీపక్, పరమేశ్వర్, బచనారాం, ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్, కైలాస్ మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, రామావుతార్, శుక్లాలాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 27 : బిఆర్ఎస్ నాయకులు కొందరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూడలేక కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే ప్రసక్తే లేదని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. చెన్నకేశవ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై బిఆర్ఎస్ నాయకుల జులుంపై స్పందిస్తూ కాప్రా కందిగూడ లోని సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త బాబురావు ను పరమర్శించారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలపై ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. అలాగే ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం గారి ప్రత్యేక చొరవతోనే అవసరమైన నిధులు అందుతున్నాయని, జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ఆయనకే పూర్తి క్రెడిట్ దక్కుతుందని పేర్కొన్నారు.అభివృద్ధి పనులపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి , కొత్త అంజి రెడ్డి , రాజేందర్ , డివిజన్ అధ్యక్షులు నాగ శేషు, జిల్లా కార్యదర్శి దండళ్ల మురళి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యలను పరిష్కరించండి

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

## కొత్త కమీషనర్ కు సమస్యల పై వినతి


కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 27 : జర్నలిస్టుల సమస్యలు చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్నాయని, సమస్యలను మీరైనా వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన స్పెషల్ కమీషనర్ ముకుందరెడ్డిని కోరారు. స్పెషల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డిని సోమవారం ఆయన పలవురు ఫెడరేషన్ నాయకులు కలిసి అభినందనలు తెలిపి జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పత్రాన్ని అందజేశారు.బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు లేవని, జర్నలిస్టుల సంక్షేమం, చిన్న, మధ్యతరహా పత్రికలు,పిరియాడికల్స్ పట్ల గత రెండేళ్లుగా ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, సరైన అడ్వర్టయిజ్మెంట్స్ లేవని, ప్రభుత్వం ఇచ్చిన అడ్వర్టయిజ్మెంట్స్ కి బిల్స్ ఇవ్వడం లేదని, ఫలితంగా ప్రచురణకర్తలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో పడ్డారని మామిడి సోమయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రకటనలకు సంబంధించిన బిల్లులు గత రెండు సంవత్సరాలుగా ఇవ్వకపోగా, పైగా గత కొన్ని నెలలుగా పిరియాడికల్స్ కు ప్రభుత్వం ఇచ్చే ప్రకటలు పూర్తిగా నిలిపివేశారని, ఒకవైపు ప్రభుత్వ ప్రకటనలు సరిగా లేక మరోవైపు పెండింగ్ బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ గత రెండేండ్లుగా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆయన కమీషనర్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా రాష్ట్రంలో అనేక చిన్న, మధ్యతరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా చాలా ఏళ్లుగా పెండింగ్ లో పెట్టారు. దీని వల్ల చాలామంది పత్రికల నిర్వాహకులైన జర్నలిస్టులు ఆర్థిక భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ ఎన్ ఐ,పీఆర్ జీఐ అనుమతితో నడుస్తున్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు లేవు. కనీసం అక్రెడిటేషన్ కార్డులైనా ఇవ్వడం లేదు.కావున వెంటనే ఈ సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలను ఆదుకోవాలని కోరుతున్నాం. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలి. కేబుల్ ఛానల్ లకు అక్రెడిటేషన్లు జారీ చేసే విషయంలో స్పష్టత ఇవ్వలేదు. కేబుల్ ఛానల్ లకు పాత పద్ధతిలోనే అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే విధంగా జీవో 252 ను సవరించాలి. ఇకపోతే జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు. అనేక రాష్ట్రాల్లో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇస్తుండగా మన రాష్ట్రంలో ఏ ఒక్క సీనియర్ జర్నలిస్టుకి పెన్షన్ ఇవ్వడంల్లదని అన్నారు. రెండేళ్ళుగా జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని, పాత కార్డులకు ప్రతీ రెండు నెలలకోసారి స్టిక్కర్ వేస్తూ పొడిగిస్తున్నారని, కొత్త అక్రెడిటేషన్ కార్డుల జారికి జీవో 252 విడుదలై మూడు నెలలైనా ఇంత వరకు కార్డులు ఇవ్వలేదని, పాత కార్డుల గడువు ఇంకో రెండు రోజులే ఉండగా కొత్త కార్డులు ఇంకా ఇవ్వకపోవడం ఆందోళనకరమని మామిడి సోమయ్య పేర్కొన్నారు. అదే విధంగా జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. అవి కూడా ఇంత వరకు లేవు. కావున సమస్యలను తమరు సానుకూలంగా పరిశీలించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా



కన్వీనర్ ఎం. రవికుమార్, కో-కన్వీనర్ ఆర్.శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోవింద్, రవి కుమార్, బ్రహ్మం తదితరులు....పరిష్కరించాల్సిన సమస్యలు : రాష్ట్ర బడ్జెట్ లో జర్న లిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించాలి. చిన్న, మధ్య తరహా పత్రికలకు, పీరియాడికల్స్ కు రావాల్సిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలి. రెగ్యులారిటీ ఉన్న చిన్న,మధ్య తరహా దినపత్రికలు, పీరియాడికల్స్ ను ఎంపానల్మెంట్ చేయాలి.చిన్న పత్రికలకు పెద్ద పత్రికలతో సమానంగా ప్రభుత్వ ప్రకటనలు రెగ్యులర్ గా విడుదల చేయాలి. రెగ్యులారిటీ ఉన్న చిన్న, మధ్యతరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలి.ఆర్ ఎన్ ఐ,పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న ఎంపానల్మెంట్ లేని పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి.కేబుల్ టీవీ ఛానల్ లకు పాత పద్ధతిలోనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి. జీవో 252 ను సవరించాలి.అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలి.సుప్రీం కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి. పదవీ విరమణ పొందిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలి.జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# లక్ష్మీపూర్ లో ఘనంగా బి.ఆర్.ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27



జగిత్యాల జిల్లా గోల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి జెండా ఆవిష్కరణ చేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకొని స్వరాష్ట్రాన్ని సాధించి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత, బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ కు దక్కుతుంది అన్నారు. మళ్ళీ తెలంగాణ రాష్ట్రశీలో వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని, కార్యకర్తలు కలిసి కట్టుగా, ఐక్యతగా పని చేయాలని చూచించారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు బలిజపెల్లి గంగారెడ్డి, దావు సత్తయ్య, చింతపండు కళ్యాణ్, రంగ సత్యనారాయణ గోవిందుల జలపతి, బలిజపెల్లి తిరుపతిమ్యాట్నీ తిరుపతి, కొత్తూరి రాజేష్, ఆకుల కొమురెల్లి, రాజీ రెడ్డి, పెద్దయ్య, మహిపాల్, శ్రీను, రాజకుమార్, రాజయ్య గ్రామస్తులు, కార్యకర్తలు పాలుగొన్నారు.

# నేటి హిందు సమ్మేళనాన్ని విజయవంతం చెయ్యండి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27

మంగళవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ శిశు మందిర్ పాఠశాల ప్రాగణంలో సాయంత్రం 5-30 నుండి రాత్రి 9-30 ని ల వరకు జరుగున్నాను హిందు సమ్మేళనం కార్యక్రమానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు కోరారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ శ్రీ శ్రీ రాధ మనోహర్ దాస్, అభయ హిందు సేన ఫౌండర్, ప్రముఖ ప్రధాన వక్తా జిన్నా సత్యనారాయణ తెలంగాణ ప్రాంత వికాస్ ప్రముఖ్, ముఖ్య వక్త మచ్చ జోత్స్నా లు



హాజరుకానున్నట్లు తెలిపారు. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భజన సంకీర్తనలతో పాటు గోపూజ కార్యక్రమం కూడ ఉంటుంది అని, అనంతరం అన్నదానం కలదని హిందూ బాంధవులు భారీగా తరలి రాలవాలని విజ్ఞప్తి చేశారు.